క్లుప్తంగా

రైల్వే ఏఎస్ఐ క్రాంతికుమార్‌కు పదోన్నతి


క్రాంతికుమార్‌ను సన్మానిస్తున్న రైల్వే సిబ్బంది

దొనకొండ: స్థానిక రైల్వే స్టేషన్‌లో ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న బీఎస్ క్రాంతి కుమార్ పదోన్నతిపై రామగుండం బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం రైల్వే ఆర్‌పీఎఫ్ సిబ్బంది, రైల్వే ఉద్యోగులు క్రాంతికుమార్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పూలమాలలు, శాలువలు, బొకేలతో సన్మానించారు. నిజాయితీగా విధులు నిర్వహించిన క్రాంతికుమార్ పదోన్నతిపై వెళ్లడం చాలా సంతోషంగా ఉందని సహ ఉద్యోగులు తెలిపారు. మార్కాపురం రైల్వే ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది భాస్కర్, బి.శ్రీనివాసరావు, కోటిరెడ్డి, మురళీ, అజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పుల్లలచెరువు: మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో 6వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు అర్హులైన వారి నుంచి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాశ్ వాణి ఆదివారం ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్‌లో 40 మందికి సీట్లు ఉన్నాయన్నారు. ఏప్రిల్ 11 లోపు అర్హులైన వారు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణిస్తారని తెలిపారు. అనాథలు, బడిబయట పిల్లలు, మైనార్టీ, బీపీఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలిని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందని లేదా పాఠశాల బోర్డులో పేర్లు ఉంచుతామని తెలిపారు.

ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

పెద్దదోర్నాల: అదుపుతప్పిన ద్విచక్రవాహనం కింద పడటంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల పరిధిలోని గంటవానిపల్లె చెరువు సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పెద్దారవీడు మండలం కర్రోలకు చెందిన రాజులయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. రాజులయ్య ద్విచక్రవాహనంపై పెద్దమంతనాలకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. 108 సిబ్బంది క్షతగాత్రుడిని మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య క్రేందానికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం నర్సారావుపేట తరలించారు.

నేడు తాటిపర్తి ప్రచారం

పెద్దారవీడు: వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నట్లు మండల కన్వీనర్ పి. కృష్ణారెడ్డి తెలిపారు. మండలంలో తోకపల్లి, గొబ్బూరులో పార్టీ ప్రచార కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొనాలని కోరారు.

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతు


వెలగలపాయలో పోలీసు కవాతు నిర్వహిస్తున్న డీఎస్పీ బాలాసుందర్‌రావు

అర్థవీడు (కంభం): ఎన్నికల సందర్భంగా గ్రామాల్లోని ఓటర్లలో మనో ధైర్యాన్ని పెంపొందించేందుకు బీఎస్ఎఫ్ రక్షణ దళాలు రంగంలో దిగాయి. అర్థవీడు మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన వెలగలపాయ, బొమ్మిలింగం, కాకర్ల, మాగుటూరు గ్రామాల్లో మార్కాపురం డీఎస్పీ బాలాసుందర్‌రావు, సీఐ రామకోటయ్య, అధ్వర్యంలో శనివారం కవాతు నిర్వహించారు. అర్థవీడు ఎస్సై యం.అనిత తదితరులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిపై అప్రమత్తంగా ఉండండి

మార్కాపురం: టీబీ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీవైఎంహెచ్‌ఓ డాక్టర్ పద్మావతి సూచించారు. ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని డీవైఎంహెచ్‌ఓ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం ఉండటం, బరువు తగ్గిపోవడం ఛాతిలో నొప్పి తదితర లక్షణాలుంటే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలలో టీబీ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. డాక్టర్ వెంకటేశ్వరనాయక్ మాట్లాడుతూ.. టీబీ బాధితులు క్రమం తప్పకుండా 6 నుంచి 9 నెలల పాటు మందులు వాడాలని సూచించారు. ర్యాలీలో డాక్టర్లు ఉదయ్‌కుమార్, సాయిహర్షవర్ధన్ రెడ్డి, టీబీ యూనిట్ సిబ్బంది ఆవులయ్య, గోవిందరాజులు, పి.లక్ష్మీరెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో సమయపాలన పాటించాలి

పుల్లలచెరువు: మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనుల్లో వేతనదారులు తప్పని సరిగా సమయపాలన పాటించాలని ఏపీఓశ్రీనివాసరెడ్డిఆదివారంతెలిపారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం 5.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించేలా మాత్రమే పనులు చేయాలని,మంచి నీటి వసతి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉపాధి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.


శివప్రసాద్‌రెడ్డిని సత్కరిస్తున్న నాయకులు


మసీదులో ప్రార్థనలు చేస్తున్న శివప్రసాద్‌రెడ్డి

మాట మీద నిలబడే వ్యక్తి వైఎస్ జగన్

- మాట తప్పటమే చంద్రబాబు నైజం
- బాబు వస్తే కరువు వస్తుంది
- డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

దర్శి: రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల వారికి ఇచ్చిన మాటకు కట్టుబడి వాగ్దానాలు అమలు చేసిన గొప్ప సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని దర్శి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి విమర్శించారు. పట్టణంలోని 11వ వార్డులో మన దర్శి మనశివన్న కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆయన సతీమణి నందినిలకు స్థానికులు గజమాలలు వేసి పూలు చల్లుతూ హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ ప్రచారం నిర్వహించిన బూచేపల్లి కుటుంబం వారిని ఆప్యాయంగా పలకరించి ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ తిరిగి విజ్ఞప్తి చేశారు. మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ అయితే ఎన్నికల ముందు 600 హామీలు ఇచ్చి తన కొడుకు బాగు కోసం ఇచ్చిన మాటలు తప్పి రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. చంద్రబాబు పాలనలో ప్రభుత్వ పథకాలకు జన్మభూమి కమిటీలను పెట్టి ఆపార్టీ నేతలే పేదలకు అందాల్సిన పథకాలు దోచుకుతిన్నారని.. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీలకతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమం అభివృద్ధి జగనన్న అందించారని కొనియాడారు. సీఎం వైఎస్ జగన్ సామాన్య కార్యకర్తలను ఎన్నికల్లో పోటీ చేయించి ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా, పలు విభాగాల నేతలు ప్రజాప్రతినిధులు గాలిమూటి దేవప్రసాద్, వెన్నపూస వెంకటరెడ్డి, కుమ్మిత అంజిరెడ్డి, మారెడ్డి సుబ్బారెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, పాశం జయసింహారావు, తూము రామకోటిరెడ్డి, బొమ్మిరెడ్డి బ్రహ్మా రెడ్డి, వై.రవీంద్రారెడ్డి, నాగార్జునరెడ్డి, ఖాశీం, సురేష్, ధర్మేంద్ర రెడ్డి, పసుపులేటి గురవయ్య, శేషయ్య, అంకబాబు, మేడం మోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, జగన్నాథం మోహన్‌బాబు, తుళ్ళూరి బాబూరావు, చెరుకూరి జగన్, అన్నవరపు రవి, అంకాల నాగయ్య, మజ్జువలి, సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, కేవీ రెడ్డి, సద్ది పుల్లారెడ్డి, ఉడుముల వెంకటరెడ్డి, దామెర్ల చంద్రం పాల్గొన్నారు.

వేములకోటలో విచిత్రం

- సొంత పార్టీ కార్యకర్తలకే కండువాలు కప్పిన టీడీపీ నేతలు
- పార్టీలోకి భారీగా వలసలు అంటూ ప్రచారం

మార్కాపురం రూరల్: టీడీపీ కార్యకర్తలకే కండువాలు వేసి వైఎస్సార్ సీపీ వారని చెప్పుకోవడం సిగ్గుచేటని మార్కాపురం మండలం వేములకోట గ్రామ సర్పంచ్ గుంజా రాజేశ్వరి, ఎంపీటీసీ వీరయ్య, మాజీ ఎంపీటీసీలు ఆవులయ్య, చాగంటి నారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు జంకె వెంకట నారాయణరెడ్డి, కన్వీనర్లు కొత్రపోలు కోటిరెడ్డి, జి.లక్ష్మీరెడ్డి ఆదివారం విమర్శించారు. శనివారం రాత్రి వేములకోట గ్రామంలో వైఎస్సార్ సీపీ నుంచి 100 మంది టీడీపీలో చేరినట్లుగా చేస్తున్న ప్రచారం అవాస్తవమని పేర్కొన్నారు. టీడీపీలో చేరిన వారంతా గత ఎన్నికల్లో టీడీపీ, జనసేన కోసం పనిచేసిన వారేనని, వారికే మళ్లీ పార్టీ కండువాలు కప్పి టీడీపీలో చేరారని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి స్వగ్రామమైన వేములకోటలో టీడీపీకి బలముందని గొప్పలు చెప్పుకోవడం కోసం సొంత పార్టీ కార్యకర్తలకే కండువాలు కప్పి కలరింగ్ ఇచ్చారని స్పష్టం చేశారు.

ప్రజలతో మమేకం అవుదాం


గిద్దలూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి


ఎమ్మెల్యేకు, సతీమణికి ఘనంగా స్వాగతం పలుకుతున్న స్థానికులు

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజలతో మమేకం అవుతూ విస్తృత స్థాయిలో పనిచేద్దామని గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. పట్టణంలోని పొట్టి శ్రీరాములు వీధి, ఆంటీ హోటల్ వీధుల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభయాంజనేయస్వామి ఆలయం ధర్మకర్త పాలుగుళ్ల అనసూయమ్మ వైఎస్సార్ సీపీలోకి వచ్చిన సందర్భంగా ముందుగా ఎమ్మెల్యే ఆయన సతీమణి కల్పనా రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్వహించిన ప్రతి సంక్షేమ పథకం గురించి ప్రజలకు తెలియజేస్తు ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా చేయాలన్నారు. వైస్ చైర్మన్ కాతా దీపికా, కౌన్సిలర్లు, దొంతా లక్ష్మీదేవి, మానం బాలిరెడ్డి, పెద్దవలి, ఎమ్మెల్యే అక్క పద్మ, కంచిపల్లె సర్పంచి సమాధుల రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు నాసరి శ్రీను, దేమా శ్రీరాములు యాదవ్, షేక్ మస్తాన్‌వలి, బాలచెన్నయ్య, శ్రీకాంత్‌రెడ్డి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, బెల్లం రమాదేవి, బండారు నిర్మలాదేవి, సునిల్‌రెడ్డి, అపర్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని గెలిపించుకుందాం

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీని అందరం కలిసికట్టుగా ప్రయత్నించి గెలిపించుకుందామని గిద్దలూరు సమన్వయకర్త మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి కుమారుడు వైఎస్సార్ సీపీ యువనాయకుడు పిడత ప్రవీణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని వారికి చెందిన ఫంక్షన్ హాలులో వైఎస్సార్ సీపీ నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో నాగార్జున రెడ్డి పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి దృష్టిలో పిడతల కుటుంబంపై సానుకూల అభిప్రాయం ఉందన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో పిడతల కుటుంబానికి ఉన్న రాజకీయ అనుభవం ఎనలేనిదని అటువంటి వారి సూచనలు సలహాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని విజయం వైపు అడుగులు వేయిస్తామన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ప్రయత్నించాలన్నారు. జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తామన్నారు. పిడతల ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల ఆదరణ అభిమానాలను సంపాదించాలన్నారు. ప్రజల హృదయాల్లో జగనన్నకు సుస్థిరస్థానం ఉందన్నారు. గిద్దలూరు అభ్యర్థి కుందురు నాగార్జున రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త, నాయకడు ప్రయత్నించాలన్నారు. కార్యక్రమంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, అర్థవీడు మాజీ ఎంపీపీ గొటిక రాజేశ్వర రెడ్డి, విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షుడు రవీంద్రా రెడ్డి, ఆర్యవైశ్య విభాగం నాయకులు బాదం గోపాల్, వైఎస్సార్ సీపీ నాయకులు కొమరోలు మండల బోయిళ్ల జనార్దన్ రెడ్డి, న్యాయవాది రాజశేఖర్‌రెడ్డి, ఆకవీడుకు చెందిన శంకర్‌నాయకుడు, అనుమలవీడు గ్రామ నాయకుడు మొండి నాగయ్య పాల్గొన్నారు.

ఘనంగా మట్టల ఆదివారం


మట్టల ఆదివారంలో పాల్గొన్న చర్చి ఫాదర్ జాన్ రంగయ్య


దొనకొండ: మట్టలతో ఏబీఎం సండే స్కూల్ విద్యార్థులు


త్రిపురాంతకంలో మట్టల ఆదివారం ప్రత్యేక ర్యాలీ చేస్తున్న క్రైస్తవులు


యర్రగొండపాలెంలో ర్యాలీ చేస్తున్న చిన్నారులు


ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

బేస్తవారిపేట: స్థానిక టీచర్స్ కాలనీలోని బిలీవర్స్ ఈస్టన్ చర్చి ఆధ్వర్యంలో మట్టల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. చర్చిలో జరిగిన (లెంట్ డేస్) 40 రోజుల ఉపవాస ప్రార్థనలు ముగింపు సందర్భంగా యేసు శిలువతో పాటు మట్టలతో భక్తి గీతాలు ఆలపిస్తూ చర్చి, గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు చేశారు. చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చర్చి ఫాదర్ గుర్రం జాన్ రంగయ్య, బ్రదర్ అగస్టీన్, పాల్‌బాబు, చిట్టిబాబు, వినోద్ పాల్గొన్నారు.

త్రిపురాంతకం: లూథరన్ చర్చి, బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో మట్టల ఆదివారం సందర్భంగా ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. త్రిపురాంతకం, రాజుపాలెంలలో చర్చిల ఆధ్వర్యంలో మట్టల ఆదివారం సందర్భంగా ఈత మట్టలను పూలతో అలంకరించి ర్యాలీ చేశారు. క్రైస్తవులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి పాస్టర్లు రత్నరాజు, నాని జాన్ కార్యక్రమాలను జరిపించారు.

దొనకొండ: స్థానిక ఏబీఎం చర్చ్ సండే స్కూల్ సూపరింటెండెంట్ దానమ్మ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులు మట్టలు చేత పట్టి ఏసు ప్రభువుకు జై.. రాజుల రాజుకి జై అంటూ బేతేలుపురం నుంచి ఏబీఎం చర్చ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ ప్రభుదాసు మాట్లాడుతూ బాల్యం నుంచి ఆధ్యాత్మికంగా ఎదగాలని చిన్నారులకు సూచించారు. మేరిబా, ప్రశాంతి, నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: మట్టల ఆదివారం పండగను నియోజకవర్గంలోని అన్ని చర్చిలల్లో ఆదివారం జరుపుకున్నారు. పితృదేవతలను ఆరాధించే మట్టల ఆదివారం గుడ్‌ఫ్రైడే ముందు వస్తుంది. చిన్నారులు, క్రైస్తవులు మట్టలను పట్టుకొని ఊరేగింపు నిర్వహించారు.

మార్కాపురం టౌన్: మట్టల ఆదివారం సందర్భంగా మార్కాపురం పట్టణంలోని ఏబీఎం కాంపౌండ్‌లోని తెలుగు బాప్టిస్టు చర్చి, సండే స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ సీహెచ్ ఏసుదాసు, సంఘ అధ్యక్షుడు గండి జయపాల్, వైస్ ప్రెసిడెంట్ కె.జాన్ వినయ్‌కుమార్, ఎస్.ప్రభుదాస్, డి.రమేష్‌బాబు, ఎస్.లావణ్య, జి.లీనాగ్రేస్, 16వ బ్లాక్ కౌన్సిలర్ దారివేముల హర్షిత, బి.ఎలిజబెత్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక బీజేపీని ఓడించాలి

మార్కాపురంటౌన్: కార్మిక హక్కులను హరిస్తూ జాతి సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఓడించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.సుబ్బారావు పిలుపునిచ్చారు. ఆదివారం మార్కాపురంలోని ప్రైవేటు విద్యా సంస్థలో సీఐటీయూ జిల్లా శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ రంగ సంస్థలను, లక్షల కోట్ల విలువచేసే ఆస్తులను చౌకగా కార్పొరేట్ శక్తులకు మోదీ కట్టబెడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రూబెన్, డీకెయం రఫీ, సుబ్బరాయుడు, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

మార్కాపురం రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని మార్కాపురం సీఐ ఆవుల వెంకటేశ్వర్లు సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆదివారం మండలంలోని ఎల్‌బీఎస్ నగర్, కొత్తపల్లిలో ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అక్రమ మద్యం విక్రయాలపై సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట రూరల్ ఎస్సై వెంకటేశ్వర నాయక్, సిబ్బంది ఉన్నారు.

కొనకనమిట్ల: సార్వత్రిక ఎన్నికల నియమావళిని ప్రజలంతా పాటించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని పొదిలి సీఐ మల్లికార్జునరావు కోరారు. మండలంలోని పెదారికట్ల, ఇరసలగుండం గ్రామాల్లో ఎస్సై మాధవరావుతో కలిసి శాంతి భద్రతలపై అవగాహన కలిపించారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా చౌడేశ్వరి అమ్మవారి తిరునాళ్ల

కొనకనమిట్ల: మండలంలోని మునగపాడులో చౌడేశ్వరి అమ్మవారి తిరునాళ్ల ఆదివారం ఘనంగా నిర్వహించారు. విజయవాడ, గుంటూరు, వినుకొండ, మార్కాపురం ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు చేశారు. ఎన్నికల కోడ్ కారణంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయకపోవడంతో సందడి కాస్త తగ్గింది.

గురుకులం విద్యార్థులకు అభినందన

తర్లుపాడు: మండలంలోని లింగారెడ్డికాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 5వ తరగతి గురుకుల ఎంట్రన్స్ ఫలితాల్లో సీట్లు సాధించిన సందర్భంగా హెచ్‌ఎం షేక్ మౌలాలి అభినందించారు. గురుకుల పాఠశాలలు బాలికలకు వరమని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక


పార్టీలో చేరిన వారితో నాగార్జున రెడ్డి

గిద్దలూరు రూరల్: మండలంలోని సంజీవరాయుడుపేట గ్రామానికి చెందిన 50 కుటుంబాల వారు, బేస్తవారిపేటకు చెందిన ఎస్సీలు, నూర్ బాష సంఘం వారు మొత్తం 100 మంది గిద్దలూరు సమన్వయకర్త మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి సమక్షంలో తన నివాస గృహంలో ఆదివారం టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరి పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీకి విధేయులుగా ఉంటూ పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు. జగనన్న పథకాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బేస్తవారిపేట నుంచి దావీదు ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు పార్టీలో చేరారు. నూర్ బాష సంఘం నాయకులు డాక్టర్ ఖాదర్ బాషా ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు చేరారు. మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పులి రామక్రిష్టారెడ్డి, శివారెడ్డి, క్రిష్టారెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలను మోసగించడం చంద్రబాబు నైజం


కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా

- 600కు పైగా హామీలిచ్చిన బాబు మరోసారి అబద్ధాలతో బయలుదేరారు
- మేనిఫెస్టోలో చెప్పినవన్నీ సీఎం వైఎస్ జగన్ అమలు చేశారు
- నాగెళ్లముడుపులో కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు ధ్వజం
- మంచి చేస్తున్నదెవరో గ్రహించి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి

తర్లుపాడు: మోసగాళ్లెవరో.. మంచి చేసేవారెవరో ప్రజలు గమనించాలని వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోరారు. ఆదివారం నాగెళ్లముడుపు బీసీ కాలనీలో కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నీ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసి పేదలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. 2014 ఎన్నికల్లో 600కు పైగా హామీలిచ్చిన చంద్రబాబు ప్రజలను దారుణంగా మోసం చేశారని ధ్వజమెత్తారు. బ్యాంకుల్లో బంగారం తెచ్చిస్తానని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని, డ్వాక్రా అక్కా చెల్లెమ్మల రుణాలు మాఫీ చేస్తానని చెప్పి దగా చేశారని దుయ్యబట్టారు. టీడీపీ మోసగాళ్లు మరోమారు అబద్ధపు హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని, వారి మాటలను నమ్మవద్దని సూచించారు. గ్రామస్తులు తెలియజేసిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ముందుగా స్థానిక సర్పంచ్ తుమ్మల బాలసుబ్బమ్మ, వైస్ ఎంపీపీ సుజాత, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయ రెడ్డి, వైస్ సర్పంచ్ సీహెచ్ వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు బాలగురవారెడ్డి, మేకల వెంకటరెడ్డి తదితరులు ఎమ్మెల్యే అన్నాకు పూల మాలలతో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మురారి, సొసైటీ ఛైర్మన్ రామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, జిల్లా జేసీఎస్ కన్వీనర్ రామచంద్రారెడ్డి, సర్పంచ్‌లు జాన్‌రత్నం, గంటా వెంకటరెడ్డి, రమణారెడ్డి, కాశయ్య, వైస్ సర్పంచ్‌లు సత్యనారాయణరెడ్డి, శాంతారావు, మండల పార్టీ నాయకులు మల్లారెడ్డి, దాసయ్య, కె.రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ఎబినేజర్, భాస్కర్‌రెడ్డి, కె.మల్లారెడ్డి, శేషయ్య, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు

- ఆహ్వానించిన ఎమ్మెల్యే అన్నా రాంబాబు


పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం రూరల్: మార్కాపురం పట్టణంలోని నెహ్రూ బజారులో టీడీపీ నాయకులు ఆదివారం వైఎస్సార్ సీపీలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు సమక్షంలో చేరారు. నెహ్రూ బజారులో నివాసముంటున్న ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు రాచపూడి నాగరాజు, మిత్ర బృందాని అన్నా రాంబాబు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్యకర్తలకు అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, కౌన్సిలర్ చాటకొండ చంద్రశేఖర్, ముంగమూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలి


చైతన్యను సన్మానిసుత్న్న కందివారిపల్లి యూత్ సభ్యులు

మార్కాపురం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు సమష్టిగా పనిచేసి మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థిగా పోటీచేస్తున్న అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ యువనాయకుడు అన్నా కృష్ణచైతన్య కోరారు. ఆదివారం కందివారిపల్లి గ్రామానికి చెందిన యువత మార్కాపురంలోని ఎమ్మెల్యే అన్నా నివాసానికి వచ్చి కృష్ణచైతన్యను కలిసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ.. ఐదేళ్లలో లక్షలాది ఉద్యోగాలను భర్తీచేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థతో పరిపాలనను ప్రజల చెంతకే తీసుకొచ్చారన్నారు. యువతకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం వారు ఘనంగా సన్మానించారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి


ఎమ్మెల్యే కేపీ, మాజీ ఎమ్మెల్యే ఉడుములను సన్మానిస్తున్న నాయికులు

బేస్తవారిపేట: స్థానిక పాత ఇంజినీరింగ్ కార్యాలయం సమీపంలో మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామీయా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసుల రెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ షంషీర్ అలీబేగ్‌లు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఖాజామీయా వారికి శాలువ, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో నేతలు బీవీ రాజయ్య, కొండా రఘునాథ రెడ్డి, డాక్టర్ మగ్బుల్ బాషా, పీఎల్‌పీ ప్రసాద్, డి.మౌలాలి, పాశ్చమియా, సిద్దయ్య పాల్గొన్నారు.

నేడు మాల ఐక్య వేదిక సమ్మేళనం

యర్రగొండపాలెం: స్థానిక బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రాం ఆడిటోరియంలో సోమవారం వారం ఉదయం 11గంటలకు నియోజకవర్గ స్థాయి మాల ఐక్యవేదిక సమ్మేళనం కార్యక్రమం జరుగుతుందని ఆ వేదిక ఒక ప్రకటనలో తెలిపింది. వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొంటారని, నియోజకవర్గంలో ఉన్న మాల సామాజిక వర్గానికి చెందిన వారందరు పాల్గొనాలని ఆ ప్రకటన కోరింది. మధ్యాహ్నం 2.30గంటలకు తాటిపర్తి చంద్రశేఖర్ పెద్దారవీడు మండలంలోని గొబ్బూరులో, సాయంత్రం 6 గంటలకు తోకపల్లిలో జరిగే ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారని, అంతా పాల్గొనాలని తాటిపర్తి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో కోరారు.